CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 92 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ సోమవారం 8 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 92 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA MON 8 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# ఈ పవిత్ర భూమిలో అడుగుపెట్టడం నన్ను ముగ్ధుడ్ని చేసింది

- ఉడుపి క్షేత్రాన్ని సందర్శించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- భారతదేశ ఆధ్యాత్మిక శక్తి కేంద్రం ఉడుపి అని అభివరి?ంచిన వైనం
- బృహత్ గీతోత్సవంలో పాల్గొని భగవద్గీత సందేశాన్ని స్మరించుకున్న పవన్
- శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలోని కార్యక్రమాలపై ప్రశంసలు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కరా?టకలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఉడుపిని సందర్శించారు. ఈ పవిత్ర భూమి భారతదేశపు ఆధ్యాత్మిక శక్తి కేంద్రమని ఆయన అభివరి?ంచారు. శ్రీక ృష?డు నిత్యం కొలువై ఉండే ఈ నేలపై అడుగుపెట్టడం తన అద ృష్టమని పేర్కొన్నారు. బ ృహత్ గీతోత్సవం శుభ సందరరేగా స్వామివారి ఆశీస్సులు కోరుకోవడానికి ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఈ సందరరేగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "శ్రీక ృష?డు కొలువైన, ముఖ్యప్రాణ హనుమంతుడు శాశ్వత సంరక్షకుడిగా నిలిచిన, జగద్గురు మధ్వాచార్యులు తన జ్ఞానంతో ఎందరినో చైతన్యపరిచిన పవిత్ర భూమి ఉడిపి. మన నాగరికతకు ఆత్మలాంటి భగవద్గీత సందేశాన్ని జరుపుకునేందుకు భక్తులతో కలవడం ఆనందంగా ఉంది" అని తెలిపారు. శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ దార్శనిక మార్గదర్శకత్వంలో ఈ పవిత్ర భూమి చారిత్రక ఆధ్యాత్మిక ఉద్యమాలకు సాక్షిగా నిలుస్తోందని పవన్ ప్రశంసించారు. కోటి భగవద్గీత చేతిరాత ప్రాజెక్టు నుంచి లక్ష కంఠ పారాయణం వరకు చేపట్టిన కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని కొనియాడారు. భగవద్గీత సందేశం మన చర్యలకు మార్గనిర్దేశం చేసి, సమాజాన్ని బలోపేతం చేసి, జాతీయ స్ఫూర్తిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం జై శ్రీ క ృష?, జై హనుమాన్, జై హింద్ అంటూ తన సందేశాన్ని ముగించారు.



## సోమిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు.. కాకాని గోవర్ధన్ రెడ్డిపై కేసు

- సోమిరెడ్డిపై పరుష వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులకు ఫిర్యాదు
- నకిలీ మద్యం కేసుకు సంబంధించిన కీలక ఫైళ్లు మాయం
- 2014 నాటి కేసు దర్యాప్తు నీరుగార్చేందుకే ఈ చర్యలని అనుమానాలు

పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత కాకాని గోవర్ధన్ రెడ్డికి మరో ఎదురుదెబ్బ తగిలింది. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని ఉద్దేశించి పరుష పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై ఆయనపై వెంకటాచలం పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదైంది. చవటపాలెం సొసైటీ ఛైర్మన్ రావూరు రాధాక ృష? నాయుడు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉంటే..

వివరాలు 2లో..

## మా పేరుతో మోసాలు... ఆ ప్రకటనలు నమ్మవద్దు మైత్రీ మూవీ మేకర్స్



- ఫేక్ క్యాస్టింగ్ కాల్స్‌పై హెచ్చరించిన మైత్రీ మూవీ మేకర్స్
- తమ అధికారిక హ్యాండిల్ ద్వారానే ప్రకటనలు ఇస్తామని స్పష్టం
- నిర్మాత నవీన్ యెర్నేని పేరిట నడుస్తున్న నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా
- మోసపూరిత ప్రొఫైల్స్‌ను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి
- అలాంటి ఖాతాలను రిపోర్ట్ చేయాలని సూచన

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు యువకుల దుర్మరణం




- హైదరాబాద్ లాలాపేటలో ఘోర రోడ్డు ప్రమాదం
- అతివేగంతో డివైడర్‌ను ఢీకొట్టిన కారు
- ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి
- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు, ఆసుపత్రిలో చికిత్స
- టిఫిన్ కోసం వెళ్తుండగా తెల్లవారుజామున ఘటన

పెన్ పవర్ డెస్క్:హైదరాబాద్ నగరంలో తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లాలాగూడ పోలీస్ స్టేష న్ పరిధిలోని లాలాపేటలో అతివేగంగా దూసుకొ చ్చిన ఓ కారు అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ దురెటనలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మ ృతి చెందగా,

వివరాలు 2లో..

## డబ్బు ఆశ చూపి మతం మార్చాలని ప్రయత్నిస్తే గుణపాఠం నేర్పిద్దాం

- హిందూ మతంపై కుట్రలు జరుగుతున్నాయన్న విజయసాయిరెడ్డి
- డబ్బు ఆశ చూపి మతమార్పిడులకు పాల్పడుతున్నారని ఆరోపణ
- గత రెండు దశాబ్దాల మార్పిడులపై విచారణకు డిమాండ్
- ధర్మం కోసం హిందువులంతా ఐక్యంగా ఉండాలని పిలుపు



పెన్ పవర్ డెస్క్:హిందూ మతంపై కుట్రలు జరుగుతున్నాయని, వాటిని సహించేది లేదని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. డబ్బు ఆశ చూపించి మతమార్పిడులకు పాల్పడే వారికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపుని చ్చారు. గత రెండు దశాబ్దాలుగా జరిగిన

వివరాలు 2లో..

## డిసెంబరు 10 నాటికి పరిస్థితిని పూర్తిగా చక్కదిద్దుతాం

- ఇటీవలి అంతరాయాల తర్వాత గాడిన పడుతున్న ఇండిగో సేవలు
- 75 శాతానికి చేరిన విమానాల సమయపాలన
- 1,650కి పైగా విమానాలు నడపనున్నట్లు వెల్లడి
- డిసెంబర్ 10 నాటికి కార్యకలాపాలు పూర్తి సాధారణ స్థితికి
- ప్రయాణికులకు క్షమాపణలు చెప్పిన సంస్థ




పెన్ పవర్ డెస్క్:ఇటీవల భారీ అంతరాయాలతో ప్రయాణికుల ను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో.. తన కార్యకలాపాలను తిరిగి సాధారణ స్థితికి తీసుకొస్తోంది. తమ సేవల్లో స్థిరమైన, బలమైన మెరుగుదల కనిపిస్తోందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. కార్యకలాపాలను పునరుద్ధరించే పనుల్లో వేగం

వివరాలు 2లో..

## జగన్ నాపై అనవసరంగా కామెంట్స్ చేశారు



- తనపై మాజీ సీఎం జగన్ అనవసర దుష్ప్రచారం చేస్తున్నారని వేమిరెడ్డి ఆవేదన
- ఓ వ్యక్తికి ఇచ్చిన రూ.50 వేల సాయాన్ని వక్రీకరిస్తున్నారని ఆరోపణ
- జగన్ తన వ్యాఖ్యలపై దేవుడి ముందు ప్రమాణం చేయాలని సవాల్
- సేవాభావంతో చేసిన పనికి నిందలు మోయాల్సి వస్తోందని భావోద్వేగం

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ తనపై అనవసర దుష్ప్రచారం చేస్తున్నారంటూ నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను సేవాభావంతో ఓ వ్యక్తికి అందించిన రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని జగన్ వక్రీకరించి మాట్లాడటం

వివరాలు 2లో..

## పవన్ కల్యాణ్ కు 'అభినవ కృష? దేవరాయ' బిరుదు ప్రదానం చేసిన ఉడుపి పీఠాధిపతి

- ఉడుపి పుట్టిగే మఠంలో పవన్ కల్యాణ్‌కు 'అభినవ కృష? దేవరాయ' బిరుదు
- పీఠాధిపతి సుగుణేంద్ర స్వామీజీ చేతుల మీదుగా సత్కారం
- రాష్ట్ర ప్రయోజనాల కోసమే 21 స్థానాల్లో పోటీ చేశానన్న పవన్
- భగవద్గీత ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శి అని వ్యాఖ్య
- ధర్మ స్థాపనకే తన రాజకీయ ప్రస్థానమని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అరుదైన గౌరవం లభించింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉడుపిలో ఆయనకు 'అభినవ క ృష? దేవరాయ' అనే బిరుదును ప్రదానం చేశారు. కరా?టకలోని ఉడుపి పర్యాయ పుట్టిగే శ్రీక ృష? మఠం ఆధ్వర్యంలో నిర్వహించిన బ ృహత్ గీతోత్సవ కార్యక్రమంలో మఠాధిపతి శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ

వివరాలు 2లో..

## కడప మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల... ఈ నెల 11న కొత్త మేయర్ ఎన్నిక!




- కడప నగర మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ
- ఈ నెల 11న ప్రత్యేక సమావేశంలో కొత్త మేయర్ ఎన్నిక
- అవినీతి ఆరోపణలతో మాజీ మేయర్ సురేష్ బాబు తొలగింపు
- ఎన్నికను సవాల్ చేస్తూ హైకోర్టులో మాజీ మేయర్ పిటిషన్

కడప నగర పాలక సంస్థ మేయర్ పదవికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 11వ తేదీన ప్రత్యేక సమావేశం నిర్వహించి కొత్త మేయర్‌ను ఎన్నుకోనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదితి సింగ్ నోటిఫికేషన్ జారీ చేశారు. నోటిఫికేషన్ ప్రకారం, ఈ నెల 11న ఉదయం 11 గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం జరగనుంది.

వివరాలు 2లో..

## స్పీకర్‌కు హరీశ్ రావు ఘాటు లేఖ... ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై ఫైర్

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ
- శాసనసభలో తీవ్రమైన లోపాలున్నాయని ఆరోపణ
- ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటులో జాప్యంపై తీవ్ర ఆగ్రహం
- సభా కమిటీలు, డిప్యూటీ స్పీకర్ నియామకాలు చేపట్టలేదని విమర్శ
- తక్షణమే 8 అంశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్




పెన్ పవర్ డెస్క్:తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావు ఘాటు లేఖ రాశారు. గడిచిన రెండేళ్లుగా శాసనసభలో తీవ్రమైన లోపాలు జరుగుతున్నాయని, ఇది శాసనసభ రాజ్యాంగబద్ధమైన విశ్వసనీయతను దెబ్బతీస్తోందని ఆయన ఆరోపించారు. స్పీకర్‌గా ప్రసాద్ కుమార్ రెండేళ్లు పూర్తి చేసుకున్న సందరరేగా ఈ లేఖను విడుదల చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంలో జరుగుతున్న

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# 'అమరావతి'పై అదే డౌట్... !

ఏపీ రాజధాని అమరావతి విషయంలో వైసీపీ అధినేత మళ్లీ అదే సందేహాన్ని మిగిల్చారు. సుదీర్ఘంగా మీడియాతో మాట్లాడిన జగన్ రాజధాని విషయానికి వచ్చేసరికి తమ స్టాండ్ ఏమిటో చెప్పకపోవడం అదేవిధంగా గతంలో తాను చేసిన మూడు రాజధానుల ప్రకటన విషయాన్ని ప్రస్తావించకపోవడం విశేషం. నిజానికి ఒక ఓటమి తర్వాత తప్పులు సరిచేసుకుంటూ రాజకీయ పార్టీలు, నాయకులు ముందుకు సాగుతారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటారు. ప్రజల నాడిని పట్టుకుని దానికి అనుగుణంగా అడుగులు వేస్తారు. ఈ విషయంలో ఇతర పార్టీలు ఎలా ఉన్నప్పటికీ వైసీపీలో మాత్రం ఆ తరహా మార్పులు కనిపించడం లేదనేది ప్రధాన విమర్శ. తాను పట్టుకున్న కుందేలుకు మూడు కాళ్ళే అన్నట్టుగా జగన్ వ్యవహరిస్తున్నారు అన్నది కూడా రాజకీయ వర్గాల్లో ఉన్న చర్చ. తాజాగా గురువారం రెండున్నర గంటల పాటు మీడియాతో మాట్లాడిన జగన్ అమరావతి రాజధాని విషయంలో అదనపు భూసేకరణను తప్పుపట్టారు. చంద్రబాబు ఎందుకు ఇలా చేస్తున్నారని ప్రశ్నించారు మొదటి విడత తీసుకున్న భూములకే న్యాయం చేయలేదని ఇప్పుడు రెండో విడతలో భూములు ఎందుకని ఆయన ప్రశ్నించారు. అయితే అసలు అమరావతి విషయంలో వైసిపి ఎలాంటి నిర్ణయంతో ఉంది వచ్చే ఎన్నికల్లో తాము కోరుకున్నట్టుగా ప్రజలు గెలిపిస్తే అమరావతి విషయంలో ఎటువంటి పంథాలు అనుసరిస్తారు? అనే విషయాన్ని ముందు తేల్చాల్సిన అవసరం వైసీపీకి ఎంతో ఉంది. గత ఎన్నికల సమయంలో వైసీపీని తీవ్రంగా దెబ్బ కొట్టిన అమరావతి వ్యవహారం.. భవిష్యత్తులో ఆ పార్టీని పట్టి పీడిస్తుంది అన్నది వాస్తవం. ఈ విషయాన్ని వదిలేసి లేనిపోని విమర్శలను రైతులని రెచ్చగొట్టేలాగా ఆయన వ్యాఖ్యానించడానికి పరిశీలకులు తప్పుపడుతున్నారు. ముందు అమరావతి విషయంలో వైసిపి స్టాండ్ ఏంటి అనేది చెప్పి ఆ తర్వాత ప్రభుత్వాన్ని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను విమర్శిస్తే ఎవరైనా అర్థం చేసుకుంటారని లేకపోతే జగన్ విషయంలో గతంలో ఉన్న అభిప్రాయమే మరింత బలపడుతుంది అన్నది పరిశీలకులు చెబుతున్నా మాట. మరి ఏం చేస్తారనేది చూడాలి.

# మా పేరుతో మోసాలు...ఆ ప్రకటనలు నమ్మవద్దు

ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తమ సంస్థ పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలను అప్రమత్తం చేసింది. కొందరు వ్యక్తులు, ఏజెన్సీలు తమ సినిమాలలో అవకాశాలు ఇప్పిస్తామంటూ నకిలీ క్యాస్టింగ్ కాల్స్ నిర్వహిస్తున్నారని, వాటిని నమ్మవద్దని స్పష్టం చేసింది. తమ సంస్థకు సంబంధించిన ఏ ప్రకటన అయినా తమ అధికారిక సోషల్ మీడియా ఖాతా ద్వారా మాత్రమే వెలువడుతుందని తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో తమ నిర్మాతలలో ఒకరైన నవీన్ యెర్నేని పేరు మీద ఒక నకిలీ ఇన్‌స్టాగ్రామ్

ఖాతా తమ ద ృష్టికి వచ్చిందని మైత్రీ మూవీ మేకర్స్ యాజమాన్యం పేర్కొంది. అది పూర్తిగా ఫేక్ అకౌంట్ అని, దానిని ఎవరూ అనుసరించవద్దని కోరింది. ఇలాంటి మోసపూరిత ప్రలోభాలకు గురికావద్దని, డబ్బులు ఇచ్చి మోసపోవద్దని ఆసక్తి ఉన్న నటీనటులకు, ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఎవరైనా మైత్రీ మూవీ మేకర్స్ పేరుతో సంప్రదించినా లేదా సోషల్ మీడియాలో అనుమానాస్పద ప్రొఫైల్స్ కనిపించినా, వాటిని వెంటనే రిపోర్ట్ చేయాలని సూచించింది. అధికారిక సమాచారం కోసం కేవలం తమ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్‌ను మాత్రమే అనుసరించాలని స్పష్టం చేసింది

# డిసెంబరు 10 నాటికి పరిస్థితిని పూర్తిగా చక్కదిద్దుతాం

- మొదటి పేజి తరువాయి

పెంచామని, పరిస్థితిని చక్కదిద్దుతున్నామని పేర్కొంది. శనివారం సుమారు 1,500 విమానాలు నడపగా, ఆదివారం ఆ సంఖ్యను 1,650కి పైగా పెంచినట్లు ఇండిగో వెల్లడించింది. కేవలం 30 శాతంగా ఉన్న విమానాల సమయపాలన (%బూూ%) ఒక్కరోజులోనే 75 శాతానికి మెరుగుపడిందని వివరించింది. గత రెండు రోజులుగా తమ నెట్‌వర్క్‌ను స్థిరీకరించేందుకు పలు కీలక చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. విమానాల రద్దు సమాచారాన్ని ప్రయాణికులకు ముందుగానే అందిస్తున్నామని, దీనివల్ల వారి ఇబ్బందులు తగ్గుతున్నాయని పేర్కొంది. రిఫండ్‌లు, బ్యాగేజీ సంబంధిత ప్రక్రియలు కూడా పూర్తి సామర్థ్యంతో సజావుగా సాగుతున్నాయని స్పష్టం చేసింది. తొలుత అంచనా వేసిన దానికంటే ముందుగానే, అంటే డిసెంబర్ 10 నాటికే కార్యకలాపాలు పూర్తిస్థాయిలో సాధారణ స్థితికి వస్తాయని విశ్వాసం వ్యక్తం చేసింది. అయినప్పటికీ, ప్రయాణికులు ఎయిర్‌పోర్టుకు బయల్దేరే ముందు తమ వెబ్‌సైట్‌లో ఫ్లైట్ స్టేటస్‌ను సరిచూసుకోవాలని సూచించింది. గత కొన్ని రోజులుగా కలిగిన అసౌకర్యానికి మరోసారి క్షమాపణలు చెబుతూ.. ప్రయాణికుల సహనానికి, ఉద్యోగుల క ృషికి క ృతజ్ఞతలు తెలిపింది. పూర్తి సాధారణ స్థితికి వేగంగా చేరుకునేందుకు అధికారులతో కలిసి పనిచేస్తున్నామని ఇండిగో ప్రతినిధి వివరించారు.

# సోమిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు.. కాకాని గోవర్ధన్ రెడ్డిపై కేసు

- మొదటి పేజి తరువాయి

కాకాని గోవర్ధన్ రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రమేయం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న నకిలీ మద్యం కేసుకు సంబంధించిన కీలక ఫైళ్లు కూడా మాయమవడం కలకలం రేపుతోంది. 2014 ఎన్నికల సమయంలో గోవా నుంచి నకిలీ మద్యం తెప్పించి, లేబుళ్లు మార్చి ఓటర్లకు పంపిణీ చేశారని వీరిపై ఆరోపణలు ఉన్నాయి. ఆనాడు ఈ నకిలీ మద్యం తాగి పలువురు మరణించగా, వందలాది మంది అనారోగ్యానికి గురయ్యారు. ఈ కేసుకు సంబంధించి కొన్ని ముఖ్యమైన ఫైళ్లు 2018లోనే అద ృశ్యమైనట్లు విజయవాడ ప్రత్యేక కోర్టు గుర్తించి, కేసును సీఐడీకి అప్పగించింది. కేసును నీరుగార్చేందుకే కీలక ఫైళ్లను ఉద్దేశపూర్వకంగా మాయం చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# పవన్ కల్యాణ్ కు 'అభినవ క ృష? దేవరాయ' బిరుదు ప్రదానం చేసిన ఉడుపి పీఠాధిపతి

- మొదటి పేజి తరువాయి

ఈ బిరుదును పవన్ కల్యాణ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, భగవద్గీత ప్రాముఖ్యత, ధర్మం, తన రాజకీయ ప్రయాణం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి తాను ఉప ముఖ్యమంత్రిగానో, ప్రజాసేవకుడిగానో రాలేదని, ధర్మాన్ని అన్వేషించే ఒక వినయపూర్వక సాధకుడిగా మాత్రమే వచ్చానని పవన్ స్పష్టం చేశారు. సరైన పాలన, సేవ, బాధ్యతలతో కూడిన ప్రతి చర్యే నిజమైన నాయకత్వానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ముందు తాను కూడా అర్జునుడిలాంటి సందిగ్ధతను ఎదుర్కొన్నానని గుర్తుచేసుకున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే రాష్ట్ర సమగ్ర శ్రేయస్సే ముఖ్యమని, ధర్మాన్ని అనుసరించే కేవలం 21 స్థానాలకే పరిమితమయ్యానని వివరించారు. భగవద్గీత అనేది కేవలం ఒకసారి చదివి, ఎర్ర వస్త్రంలో చుట్టి పూజాగదిలో పెట్టే గ్రంథం కాదని పవన్ అన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి నిర?యంలో, ప్రతి గందరగోళంలో, ప్రతి అంతర్గత పోరాటంలో గీత మనతోనే నడుస్తుందని, మన కురుక్షేత్రాల్లో స్థిరమైన తోడుగా నిలుస్తుందని తెలిపారు. నేటి తరం యువత నిరంతరం సమాచార వెల్లువ, కెరీర్ ఒత్తిడి, గుర్తింపు సంక్షోభం, వైఫల్య భయాలు వంటి ఆధునిక కురుక్షేత్రాలను ఎదుర్కొంటోందని, వారికి అత్యంత అవసరమైన మానసిక బలం, భావోద్వేగ నిలకడను గీత అందిస్తుందని అభిప్రాయపడ్డారు. మన కర్మభూమి ఎన్నో దండయాత్రలను తట్టుకుని నిలబడింది ఆయుధాలు లేదా సంపదతో కాదని, ధర్మాన్ని సజీవంగా ఉంచిన గ్రంథాలు, సంప్రదాయాలు, సాధువులు, పవిత్ర సంస్థల వల్లేనని పవన్ ఉదాటించారు. ఐన్‌స్టీన్ నుంచి ఓపెన్‌హైమర్ వరకు ఎందరో ప్రపంచ మేధావుల ఆలోచనలను గీత శతాబ్దాలుగా ప్రభావితం చేస్తోందని గుర్తు చేశారు. ఉడిపి వంటి పుణ్యక్షేత్రాల్లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు సమావేశమైనప్పుడు 'వసుధైక కుటుంబం' అనే ప్రాచీన భారతీయ దార్శనికతకు జీవం పోస్తారని, ఇదే నేడు ప్రపంచానికి భారత్ అందిస్తున్న సందేశమని వివరించారు. జగద్గురు మధ్వాచార్యుల శాశ్వత వారసత్వం ద్వారా మన ఆధ్యాత్మిక సంపదను కాపాడిన వారిని స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

# డబ్బు ఆశ చూపి మతం మార్చాలని ప్రయత్నిస్తే గుణపాఠం నేర్పిద్దాం

- మొదటి పేజి తరువాయి

మతమార్పిడులపై ప్రభుత్వం ఒక కమిటీ వేసి సమగ్ర విచారణ జరపాలని విజయసాయిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రలోభాలకు గురిచేసి మతాలను మార్చే ప్రయత్నాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. "డబ్బు ఆశ చూపి మతం మార్చాలని ప్రయత్నిస్తే, అటువంటి వారికి తగిన రీతిలో బుద్ధి చెప్పి గుణపాఠం నేర్పిద్దాం" అని ఆయన స్పష్టం చేశారు. దేశం కోసం, ధర్మం కోసం హిందూ సమాజంలోని అన్ని వర్గాలు ఏకం కావాలని విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ ఐక్యతే భారతదేశానికి అసలైన రక్ష అని, అదే శ్రీరామరక్ష అని ఆయన పేర్కొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు.

# హైదరాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు యువకుల దుర్మరణం

- మొదటి పేజి తరువాయి

మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నలుగురు స్నేహితులు కీసర నుంచి తార్నాకకు టిఫిన్ చేసేందుకు కారులో బయలుదేరారు. ఉదయం సుమారు 6 గంటల సమయంలో లాలాపేట వద్దకు రాగానే, కారు అదుపు తప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. ప్రమాద తీవ్రతకు కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది. ఈ ఘటనలో మల్కాజ్‌గిరికి చెందిన హర్షిత్ రెడ్డి (22), చెంగిచర్లకు చెందిన శివమణి (23) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన మరో ఇద్దరిని హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం కారణంగా కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పోలీసులు కారును తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు.

# కడప మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల... ఈ నెల 11న కొత్త మేయర్ ఎన్నిక!

- మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో కార్పొరేటర్లు, ఎక్స్-అఫీషియో సభ్యులు పాల్గొని నూతన మేయర్‌ను ఎన్నుకుంటారు. అవినీతి, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో వైసీపీ నేత, నాటి మేయర్ వి. సురేష్ బాబును పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగంను తాత్కాలిక మేయర్‌గా నియమించారు. **ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం మరో ఐదు నెలల్లో ముగియనుండటంతో, నగర అభివ ృద్ధి పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు పూర్తిస్థాయి మేయర్‌ను ఎన్నుకోవడం**

**అనివార్యంగా మారింది. ఇదిలా ఉండగా, తనను పదవి నుంచి తొలగించడాన్ని, ఎన్నికల నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ సురేష్ బాబు హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం ఆయన దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై ఈ నెల 9న విచారణ జరగనుంది. కోర్టు తీర్పు తర్వాతే మేయర్ ఎన్నికపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.**

# జగన్ నాపై అనవసరంగా కామెంట్స్ చేశారు

- మొదటి పేజి తరువాయి

తనను ఎంతగానో బాధించిందని అన్నారు. కనుపర్తిపాడులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వేమిరెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జగన్ నాపై అనవసరంగా కామెంట్స్ చేశారు. తానేంటో ఆయన ఆత్మకే వదిలేస్తున్నా. వైవీ సుబ్బారెడ్డి వద్ద పనిచేసే అప్పన్న అనే వ్యక్తికి నేను సహాయం చేశాను. ఈ విషయం అందరికీ తెలుసు. ఆయన మాట్లాడేది సత్యమో కాదో దేవుడి ఎదుట ప్రమాణం చేయాలి" అని సవాల్ విసిరారు. ప్రజల మధ్య తన గురించి తప్పుడు అభిప్రాయాలు స ృష్టించేందుకే జగన్ ఇలా మాట్లాడుతున్నారని ఆరోపించారు.

తాను ప్రతి నెలా ఎంతో మందికి సహాయం చేస్తుంటానని, సాయం కోసం వచ్చిన వారిని ఎప్పుడూ కాదనలేదని వేమిరెడ్డి స్పష్టం చేశారు. "సేవ చేయడం కూడా ఒక్కోసారి తప్పయిపోతోంది. నిందలు మోయాల్సి వస్తోంది. మనం చేసే మంచేంటో ఆ దేవుడికే తెలుసు. జగన్ మాటలు బాధ కలిగించాయి కాబట్టే ఇప్పుడు ఈ విషయం చెబుతున్నా" అని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు.

# స్పీకర్‌కు హరీశ్ రావు ఘాటు లేఖ... ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై ఫైర్

- మొదటి పేజి తరువాయి

తీవ్ర జాప్యంపై హరీశ్ రావు తన లేఖలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 10 మంది ఎమ్మెల్యేలపై తాము పిటిషన్లు దాఖలు చేసినా, వాటిపై నిర?యం తీసుకోకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(2)ను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు చేసిన తీవ్ర హెచ్చరికలను కూడా ఆయన గుర్తుచేశారు. "ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్" అన్న చందంగా ఎమ్మెల్యేల పదవీకాలం ముగిశాక తీర్పు ఇస్తే ప్రయోజనం ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రస్తావించారు. గడిచిన రెండేళ్లుగా సభా కమిటీలను ఏర్పాటు చేయకపోవడం, డిప్యూటీ స్పీకర్ నియామకం చేపట్టకపోవడం వల్ల ప్రివిలేజ్ కమిటీ వంటివి పనిచేయడం లేదని హరీశ్ రావు విమర్శించారు. అసెంబ్లీ పనిదినాలు గణనీయంగా తగ్గిపోయాయని, ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులకు సరైన అవకాశం ఇవ్వడం లేదని, అన్‌స్టార్డ్ ప్రశ్నలకు సకాలంలో సమాధానాలు రావడం లేదని పేర్కొన్నారు. ఈ లోపాలను సరిదిద్దేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ హరీశ్ రావు సూచనలు చేశారు. ఏడాదికి కనీసం 30 రోజులు సభను నిర్వహించాలని, సభా కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని, డిప్యూటీ స్పీకర్ ఎన్నికను పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న అనర్హత పిటిషన్లపై తక్షణమే నిర?యం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ లేఖ ప్రతిని శాసనసభా వ్యవహారాల మంత్రికి కూడా పంపిన హరీశ్ రావు, సభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

# ఈ-పాన్ కార్డు పేరిట మోసాలు... ఫ్యాక్ట్ చెక్ ఇదిగో!

e-PAN%డౌన్‌లోడ్ పేరిట వస్తున్న నకిలీ ఈ-మెయిల్స్‌పై హెచ్చరిక

**పౌరులను అప్రమత్తం చేసిన ఆదాయ పన్ను శాఖ**

**వ్యక్తిగత, ఆర్థిక వివరాలను తాము అడగబోమని స్పష్టీకరణ**

**అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచన**

**ఫిర్యాదుల కోసం ప్రత్యేక ఈ-మెయిల్ ఐడీల జారీ**

ఈ-పాన్ కార్డు ) డౌన్‌లోడ్ చేసుకోమంటూ వస్తున్న నకిలీ ఈ-మెయిల్స్ పట్ల పౌరులు అప్రమత్తంగా ఉండాలని ఆదాయ పన్ను శాఖ (Income Tax Department) హెచ్చరించింది. ఇలాంటి మోసపూరిత మెయిల్స్‌ను నమ్మవద్దని, వాటికి స్పందించవద్దని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రెస్ ఇనార్మేషన్ బ్యూరో సహకారంతో ఆదివారం ఒక ఫ్యాక్ట్-చెక్ హెచ్చరికను జారీ చేసింది. ఆదాయ పన్ను శాఖ పేరుతో పంపే ఈ-మెయిల్స్‌లో ఎప్పుడూ వ్యక్తిగత వివరాలు, పిన్ నంబర్లు, పాస్‌వర్డ్‌లు లేదా క్రెడిట్ కార్డు, బ్యాంకు ఖాతాల వంటి ఆర్థిక సమాచారాన్ని అడగబోమని ఐటీ శాఖ స్పష్టం చేసింది. ప్రజలను మోసం చేసేందుకు సైబర్ నేరగాళ్లు పంపే "%వ-ూూచీ% కార్డు డౌన్‌లోడ్‌కు దశలవారీ సూచనలు" అనే నమూనా ఈ-మెయిల్ స్క్రీన్‌షాట్‌ను కూడా పీఐబీ విడుదల చేసింది. అనుమానాస్పద ఈ-మెయిల్స్ వస్తే వాటిని తెరవొద్దని, వాటిలోని అటాచ్‌మెంట్లను క్లిక్ చేయవద్దని శాఖ సూచించింది. ఆ అటాచ్‌మెంట్లలో కంప్యూటర్‌ను పాడుచేసే ప్రమాదకరమైన మాల్‌వేర్ ఉండే అవకాశం ఉందని తెలిపింది. ఒకవేళ పొరపాటున లింక్‌పై క్లిక్ చేసినా, ఎలాంటి రహస్య సమాచారాన్ని నమోదు చేయవద్దని హెచ్చరించింది. అలాంటి ఫిషింగ్ ఈ-మెయిల్స్ వస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఐటీ శాఖ పన్ను చెల్లింపుదారులను కోరింది. ఆదాయ పన్ను శాఖ పేరుతో మెయిల్ వస్తే, ఆ వివరాలను webmanager@incometax.gov.in కు... ఇతర సంస్థల పేరుతో వస్తే incident@cert-in.org.in కు ఫార్వార్డ్ చేయాలని తెలిపింది. ఫిర్యాదు చేసిన తర్వాత ఆ మెయిల్‌ను డిలీట్ చేయాలని సూచించింది. అలాగే, తమ కంప్యూటర్లలో యాంటీ-వైరస్, యాంటీ-స్పైవేర్ సాఫ్ట్‌వేర్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉంచుకోవాలని సలహా ఇచ్చింది.

# ధాన్యం అమ్మకానికి అన్నదాతలు అష్ట కష్టాలు



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 7:** ధాన్యం కనీస మద్దతు ధర అందిస్తామని ప్రభుత్వాలు చెబుతున్న మాటలు నీటి మూటలుగా మారుతున్నాయి.
ధాన్యం సేకరణలో రైస్ మిల్లర్లు దళారులు ఆడింది ఆటగా సాగుతోంది. రైస్ మిల్లర్ల కనుసన్నల్లోనే రైతు సేవా కేంద్రాలు ఆర్ఎస్ కెలు పనిచేస్తున్నాయని, తమకు న్యాయంగా రావాల్సిన దక్కడం లేదని రైతులు వాపోతున్నారు. సీతానగరం మండలంలోని ఖరీఫ్ సీజన్ లో అత్యధికంగా సుమారు 4800 ఎకరాల్లో విస్తీర్ణంలో వరి పంట సాగైంది. అక్టోబర్ లో వచ్చిన మొంధా తుఫాన్ కు వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. తర్వాత డిసెంబర్ నాలుగో తేదీ వరకు దిత్వా తుఫాను ప్రభావం కారణంగా సాధారణ పద్ధతుల్లో వరి కోతలు కోసేందుకు అవకాశం లేకుండా పోయింది. తుఫాన్ ప్రభావితం తగ్గిన నేపథ్యంలో కొందరు రైతులు పచ్చిధాన్యాన్ని కోసి మిల్లులకు తరలించారు. అయినప్పటికీ ఇంకా రైతులు ఆరబెట్టిన ధాన్యం ఉండడంతో అగ్రికల్చర్ వి ఏ ఏ వద్దకు వెళ్లి అడిగితే మన మండలంలో టార్గెట్ అయిపోయింది. అని అంటున్నారని రైతులకు విఏఏలు సరైన సమాధానం చెప్పడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. మరో ప్రక్క మొంధా తుఫానుకు నేల వాలిన వరి పొలాల్లో ధాన్యం నాణ్యత దెబ్బతింది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో దెబ్బ తిన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి గతంలో ప్రభుత్వాలు నాణ్యత ప్రమాణాలు కొంత మేరకు సడలించక పోవడంతో రంగు మారిన ధాన్యాన్ని మిల్లర్లు అడిగినంత ధరకు విక్రయించుకోవాల్సివస్తుందని రైతులు వాపోతున్నారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

### ఆరుద్ర నక్షత్ర పర్వదినాన

## జొన్నాడలో లక్ష బిల్వార్చన



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 07:**మార్గశీర్ష మాస ఆరుద్ర నక్షత్ర మహా పర్వదినం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడలో వేంచేసియున్న శ్రీ ఉమా మల్లేశ్వర స్వామి వారికి హైదరాబాద్ వాస్తవ్యులు అయిన రావాడ వెంకట శ్రీనివాస్ దంపతులు, తొడుపునూరి శివకుమార్ దంపతులు, కాశీభట్ల సాయినాథ్ దంపతులు శైవాగమ విధానముగా స్థానిక అర్చకులు బ్రహ్మశ్రీ కాళ్ళకూరి కనకమల్లేశ్వరరావు, ఆలమూరు వాస్తవ్యులు టిటిడి దేవస్థానం వార్షిక సత్కార పండితులు సూరి పండు నేతృత్వం లో తదితర శైవాగమ పండితులచే గణపతి పూజాది మహాన్యాస మంత్రపఠనం, ఏకాదశవార శ్రీ రుద్రాభిషేకము,సూర్య నమస్కారములు, స్వామివారికి లక్ష బిల్వార్చన రుద్ర హోమం శాంతి హోమ, పూర్ణాహుతి, నీరాజన మంత్రపుష్పములు దర్బారుసేవ నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాద వితరణ జరిగినది..

**కోటి బిల్వార్చనలో అతిథిగా పాల్గొన్న ఆలమూరు పండితుడికి విశేషసత్కారం**

అనపర్తి మండలం పెడపర్తి గ్రామంలో యలమంచిలి కృష్ణమూర్తి శివాచారి, వారి కుమారుడు యలమంచిలి ప్రసాద్ శర్మ నేతృత్వంలో 41 రోజుల దీక్షతో జరుగుతున్న కోటి బిల్వార్చనలో ప్రతిరోజు అనేకమంది పండితులని అతిథులుగా పిలిచి సత్కరిస్తున్నారు. అందులో భాగంగా 37వ రోజు అనగా ది 6-12-2025 వ తేదీ శనివారం అతిథిగా పాల్గొన్న ఆలమూరు వాస్తవ్యులు భట్టి విక్రమార్క దేవాలయ అర్చకులు శైవాగమ పండితులు ఉపన్యాస వాచస్పతి బిరుదాంకితులైన బ్రహ్మశ్రీ కాళ్ళకూరి సూరిపండుకు విశేష సత్కారం జరిపారు. సత్కారం అందుకున్న ఆయనను పలువురు అభినందించారు.

## బిజేపి రాష్ట్ర ఓబీసీ విభాగానికి కార్యదర్శిగా అయినవిల్లి.



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 07:**భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓబీసీ విభాగానికి కార్యదర్శిగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గానికి చెందిన అయినవిల్లి సత్తిబాబు గౌడ్ నియమితులయ్యారు. అయన నియమాకాన్ని పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగలి గోపి శ్రీనివాస్ అదివారం ప్రకటించారు. అయినవిల్లి సత్తిబాబు గౌడ్ గతంలో కొత్తపేట బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గా పని చేశారు. ఈ మేరకు ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో తన నివాసంలో విలేఖర్లతో మాట్లాడారు. పార్టీ పటిష్టత కోసం అంకితభవంతో అందిస్తున్న సేవలను పార్టీ అధిష్టానం గుర్తించి రాష్ట్ర ఓబీసీ విభాగానికి కార్యదర్శిగా పదోన్నతి కల్పించడం పట్ల అయన హర్షం వ్యక్తం చేశారు. పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పార్టీ కోసం అహర్నిశలు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్ కు ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జిల్లా అధ్యక్షుడు అడపా సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అయన చెప్పారు. పార్టీ కోసం అంకిత భావంతో పని చేసే సామాన్య కార్యకర్తలకు పార్టీ గుర్తింపు కలిగిస్తుందని చెప్పడానికి తాను ఒక నిదర్శనమని అని చెప్పారు.

## జనార్ధన స్వామిని దర్శించుకున్న రాజమహేంద్రవరం భక్తులు




**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 07:**మార్గశిర మాస ఆదివారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆలమూరులో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. రాజమండ్రి నుంచి బస్సులో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు సాదర స్వాగతం పలికారు. భక్తులంతా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి తీర్థ ప్రసాదాలు అందించారు. మహా పవిత్రమైన ఆరుద్ర నక్షత్రం రోజున జనార్ధన స్వామి దర్శనం చాలా ఆనందాన్ని కలిగించిందని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య.





**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 07:**తన కుటుంబ ఆర్థిక ఇబ్బందులతో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై జి.నరేష్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని నర్సిపూడికి చెందిన వాసిరెడ్డి వెంకట సూర్యనారాయణ(55) వ్యవసాయం చేసుకుంటూ తన కుటుంబంతో జీవిస్తున్నాడు. ఈ క్రమంలో తన కుటుంబ అవసరాల నిమిత్తం బ్యాంకు నుంచి కొంత అప్పు తీసుకున్నాడు. అది కాస్త భారంగా మారడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన కుటుంబ సభ్యులకు విషయం తెలియడంతో హుటాహుటిన మండపేట ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స చేసి, మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సూర్యనారాయణ మ ృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

# చెత్తా కుప్పలతో, మురికి కూపాలుగా రూరల్ పంచాయతీలు









- ప్రజారోగ్యాన్ని పట్టించుకోని పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది
- విధుల్లో అలసత్వం చూపుతున్న కార్యదర్శులపై కలెక్టర్ దృష్టి పెట్టాలి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 7**:రూరల్ మండలంలోని మేజర్, మైనర్ పంచాయతీలు చెత్తాచెదారాలతో, మురికి కూపాలుగా, దుర్గంధం భూయిష్టంగా అంటువ్యాధులకు నిలయాలుగా, ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా మారాయి. గత 10 ఏళ్లుగా పాలకవర్గాలు లేకపోవడం, రాజకీయ , ప్రజా ప్రతినిధుల ప్రాబల్యంతో పంచాయతీల్లో కార్యదర్శులు అస్తవ్యస్త పాలన సాగిస్తున్నారని విమర్శలు తలెత్తుతున్నాయి. మండలంలో హుక్కుంపేట, ధవళేశ్వరం, బొమ్మూరు, రాజవోలు, కోలమూరు, కాతేరు సాటిలైట్ సిటీ, పిడింగోయ్యి,మేజర్ గ్రామ పంచాయతీలు కాగా , మైనర్ పంచాయతీలుగా తొర్రేడు, రాజవోలు,వెంకటనగరం ఉన్నాయి. ఈ పంచాయతీలు ఇటీవల కాలంలో విస్తీర్ణం విస్తృతంగా పెరగడంతో వీటి పరిధిలోని మారుమూల ప్రాంతాలు,శివారు వీదుల్లోను, రోడ్డు మార్జిన్ లోను చెత్తా చెదారం కుప్పలు, గుట్టలు పేరుకుపోయి పరిసర ప్రాంతాల్లో దుర్గంధం వ్యాపిస్తోంది. పై గ్రామాల్లో మురుగునీరు పారెందుకు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. నిర్వహణ తీరు కూడా సక్రమంగా లేదని ఆయా గ్రామాల ప్రజలు ప్రజా సంఘాలు విమర్శిస్తున్నాయి . ప్రస్తుతం ఉన్న అరకొర డ్రైనేజీలన్నీ మట్టి, ప్లాస్టిక్ వ్యర్థాలతో పుడుకు పోయాయి. ఏ గ్రామాల్లోను మేజర్ సి సి డ్రైన్లు లేకపోవడం, వాటికి ఔట్లెట్లు లేకపోవడం వల్ల సమీప ఇళ్లల్లోకి మురికి నీరు చేరి జనజీవనానికి, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని మహిళలు వాపోతున్నారు. ఆయా పంచాయతీల పరిధిలోని శివారు ప్రాంతాల్లోను, బలహీన వర్గాల, దళితపేటల్లోనూ చెత్తాచెదారం కుప్పలు తాండవించడంతో పందులు, పశు వులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. ప్రతిరోజు పారిశుధ్య సిబ్బంది రావడంలేదని, వీటి సంచారం వల్ల మురికి ప్రాంతాలన్ని మరింత అధ్వానంగా మారుతున్నాయి. గ్రామ పంచాయతీల్లో ని అన్ని ప్రాంతాలు ఈగలు, దోమలకు నిలయాలుగా తయారయ్యాయని, కలరా, మలేరియా, డెంగ్యూ వంటి అంటూ వ్యాధులు వ్యాపిస్తాయోనని స్థానిక ప్రజలు, మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వీటికి తోడు చాలా వీధుల్లో వీధిలైట్లు వెలగడం లేదని, రాత్రి వేళల్లో మందుబాబులు వీరంగం చేస్తున్నారని, ప్రశ్నించిన స్థానికుల పై దౌర్జన్యాలు, దాడులు చేస్తున్నారని, బాలికలు ,మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని స్థానిక మహిళలు ఆందోళన చెందుతున్నారు. స్థానిక పారిశుద్ధ్య సమస్యల పైన, ఆసాంఘిక కార్యకలాపాల పైన సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు, మండల అధికారులకు చాలాసార్లు ఫిర్యాదులు చేశామని పట్టించుకోవడంలేదని స్థానిక మహిళలు ఆరోపిస్తున్నారు. ఆయా పంచాయతీ కార్యాలయాలకు ఎప్పుడు వెళ్ళినా కార్యదర్శులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, రోజుల తరబడి పారిశుధ్య సమస్యలు పరిష్కారం లభించగా దుర్గంధంతో సతమతమ వుతున్నామని మహిళలు వాపోతున్నారు. గత ఐదేళ్లలోనూ ఇదే పరిస్థితి నెలకొందని , కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా పంచాయితీ అధికారుల పాలన తీరు లో మార్పు రాలేదని, జవాబుదారితనం కొరవడిందని విమర్శలు వెల్లువెత్తు తూన్నాయి. గత ప్రభుత్వంలో నిధులు లేవని తప్పించుకున్న అధికారులు ఈ ప్రభుత్వంలో నిధులు వరద ప్రతి పంచాయతీలో మంచినీరు, వీధులు వీధిలైట్లు, రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక మెరుగుదల కనిపించడం లేదని స్థానిక ప్రజలు, రాజకీయ నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇదిలా ఉండగా , వీటిలో కొన్ని ఆర్థిక అవకతవకలు, నిధులు దుర్వినియోగం , విధుల్లో అలసత్వం వంటి కారణాలపై ప్రభుత్వ ఉన్నత అధికారులు విచారణ జరిపించినట్టు తెలుస్తుంది. అయితే ఎప్పటికప్పుడు పనిచేసిన నియోజకవర్గాల ప్రజాప్రతినిధులతో సామా, ధాన దండోపాయాలన్ని ప్రయోగించి కోరుకున్న పంచాయతీల్లో తిష్ట వేయడం రూరల్ కార్యదర్శులకు వెన్నతో పెట్టిన విద్యగా గుసగుసలు వినిపిస్తున్నాయి. అన్ని పంచాయతీల్లోనూ ఎన్నో అక్రమ లే ఓట్లు, ఆక్రమ భవన నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిని పట్టించుకోకపోవడం వల్ల ఆయా వర్గాల నుంచి లక్షల రూపాయలను జేబులు నింపుకుంటున్నట్టుగా విమర్శలు వస్తున్నాయి. ఈసారి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధికి ఎన్నో పథకాల నిమిత్తం కోట్ల రూపాయల నిధులు గుమ్మరిస్తున్న నేపథ్యంలో వాటిలో సగానికి పైగా జేబులో వేసుకుంటున్నారని తెలుతుంది. ఈ కార్యదర్శులు రూరల్ మండలం లో మేజర్ పంచాయతీల్లో కొనసాగు తూన్నారని తెలుస్తోంది. వీరి అవినీతి అక్రమాలు , నిధుల దుర్వినియోగం ఆరోపణలు ఎదుర్కొంటున్న వీరి వల్ల ఇప్పటికే కుంటుపడిన రూరల్ మండలం అభివృద్ధి జరగాలంటే అవినీతి కార్యదర్శులను స్థానభ్రంశం కలిగి కలిగించాలని వినిపిస్తున్నాయి. ఈ దిశగా కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, హైదరాబాద్ సంబంధిత శాఖల ఉన్నతాధికారులు శాఖపరమైన చర్యలు తీసుకోవాలని రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి. విధుల నిర్వహణలో నీతి , నిజాయితీలు గల కార్యదర్శిలను, ప్రజల సంక్షేమం , గ్రామాల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉన్నవారిని నియమించినట్లయితే కుటమీ ప్రభుత్వం లక్ష్యం మేరకు గ్రామాల అభివృద్ధి చెందుతాయని పలువురు భావిస్తున్నారు

# డిపిఎంఎస్ ద్వారా లేబర్ సెస్సు నిధుల దోపిడీ ఆపాలి



**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 07:**కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో నిర్మాణ కార్మికుల నెలవారీ సమావేశం ఆదివారం ఉదయం స్థానిక వీర్ కమల్ థియేటర్ వద్ద టీ. అన్నవరం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ %౬% కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పాల్గొన్నారు.అధ్యక్షుడు అన్నవరం మాట్లాడుతూ ప్రతినెల మొదటి ఆదివారం వీర్ థియేటర్ వద్ద జరిగే ఈ సమావేశాలకు భవన నిర్మాణ కార్మికులు నిరంతరంగా హాజరవుతూ సమస్యలను పంచుకోవాలని, సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ప్రతి కార్మికుడు భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో సభ్యత్వం పొందాలని సూచించారు.కార్మికుల గుర్తింపు కార్డులు రిన్యువల్ చేయించుకోకపోతే పథకాలు వర్తించవని గుర్తుచేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ నిర్మాణ రంగం అత్యంత ప్రమాదకరమైన రంగమైందని, భవన నిర్మాణాల్లో జరిగే ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో కార్మికులకు రక్షణగా ఉండేందుకు 1996లోనే చట్టం ఏర్పడిందని,2009 నుండి పథకాలు అమలులోకి వచ్చినట్లు తెలిపారు. ద్వారా లేబర్ సెస్ వసూలు జరుగుతున్నా, ఆ నిధులు నిజంగా సంక్షేమ బోర్డు ఖాతాలకు చేరుతున్నాయా అన్న సందేహాలు ఉత్పన్నమవుతున్నాయని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఈ నిధులను పార్టీ కార్యకలాపాలకు దుర్వినియోగం చేసిందని విమర్శించారు. ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అయినా ఈ దోపిడీని ఆపి, నిధులను కార్మికుల సంక్షేమానికి వినియోగించాలని ఆయన డిమాండ్ చేశారు.డిసెంబర్ 12న కాకినాడలో జరగనున్న భవన నిర్మాణ కార్మికుల పెద్ద సదస్సును జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని తాపీ మేస్త్రీలు,ఎలక్ట్రీషన్లు, పెయింటర్లు, కార్పెంటర్లు,టైల్స్%–%మార్బుల్స్%–%గ్రానైట్స్ వృత్తిదారులు, వెల్డర్లు, ప్లంబర్లు, మట్టి పని దారులు తదితర రంగాల కార్మికులు ఐక్యంగా తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి త్రిమూర్తులు,రమణ,నమ్మి బాలకృష్ణ,శ్రీనివాస్,యేసు,తోట శ్రీనివాస్,రామకృష్ణ, చిన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం జిల్లా పై పునరాలోచించాలి

* సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ




**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్ 7 :**నూతనంగా ఏర్పడే పోలవరం జిల్లా పై ప్రభుత్వం పునరాలసించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పేర్కొన్నారు. సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం జీలుగుమిల్లిలో పోలవరం నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశం మండల కార్యదర్శి కారం ధారయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కినేని వనజ మాట్లాడుతూ కార్మికుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం సిపిఐ పార్టీ వంద సంవత్సరాల నుంచి పోరాడుతుందని పేర్కొన్నారు. వామ పక్షాలతోనూ ప్రజా సంఘాల తోనూ రాజకీయ పార్టీల తోనూ పేదల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేసిన పార్టీ సిపిఐ అని గుర్తు చేశారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి గ్రామంలో సిపిఐ జెండాను ఆవిష్కరించాలని ఆమె పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే పోలవరం జిల్లా భౌగోళికంగా అనేక ఇబ్బందులు నెలకొనే పరిస్థితి ఉందని పోలవరం జిల్లాపై పునరాలోచించాలి అని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపించారు. ఒక ప్రాజెక్టులో రెండు రకాల సిద్ధాంతాలతో ప్రభుత్వం నడుస్తుందని ఆరోపించారు. ఒక ప్రాంతానికి కట్ ఆఫ్ డేట్ 2022 మరో ప్రాంతానికి 2017 కటాఫ్ డేటుతో 18 సంవత్సరాలు నిండిన వారికి ప్యాకేజీ అందిస్తామని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణచైతన్య మాట్లాడుతూ జనవరి 18వ తేదీన ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు అత్యధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు ఎండీ మునీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు బోడిక రాము, నాయకులు బి. యన్ సాగర్, కొప్పుల నాగరాజు, ఉకే చంద్రం, టి ఆంజనేయులు, లక్కు లక్ష్మణ రావు, జేవీ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యపై జనసేన పరిశీలన

* నర్సాపురం గ్రామాన్ని సందర్శించిన జనసేన మండల కమిటీ



**చింతూరు, పెన్ పవర్ డిసెంబర్ 6:**నర్సాపురం గ్రామాన్ని సందర్శించిన జనసేన మండల కమిటీ, గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలనుంచి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్రామంలో ఉన్న చేతి బోర్ రెండు నెలలుగా పనిచేయకపోవడంతో 20 కుటుంబాలు త్రాగునీటి కోసం 1 కిలోమీటర్ దూరం నడిచి వెళ్లి త్రాగు నీరు తెచ్చుకోవాల్సి వస్తోందని గ్రామస్థులు నాయకులకు తెలియజేశారు. ఈ బోర్ ద్వారా స్కూల్ విద్యార్థులు, అంగన్‌వాడీ పిల్లలకు కూడా త్రాగునీరు సమకూరుతుందని, తక్షణమే మరమ్మతులు అవసరమని గ్రామస్తులు కోరారు. సమస్యను స్పష్టంగా అర్థం చేసుకున్న జనసేన నాయకులు సంబంధిత అధికారులతో చర్చించి త్రాగునీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు తీగల రవి, మండల ప్రధాన కార్యదర్శి బేడే సతీష్, నరసాపురం జనసేన నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాలువగట్లు వెంబడి పారిశుధ్యం పారబోస్తున్నారు



**ఏలూరు డిసెంబర్ 7 పెన్ పవర్ :** పెదపాడు మండలం పెదపాడు పంచాయితీ పరిధిలోని రామచంద్రాపురం నుండి వీరమ్మకుంట వెళ్లే ప్రధాన రహదారి వెంబడి ఉన్న పంటకాలువ గట్టపై గ్రామంలో సేకరించిన పారిశుధ్యాన్ని పారబోయడంతో గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో సేకరించిన చెత్తా చెదారాలను కంపోస్ట యార్డుకు తరలించకుండా పంటకాలువలో వేయడంవల్ల పారిశుధ్యం తమ పొలాలకు చేరుతుందని ఆరోపిస్తున్నారు.గ్రామ పంచాయితీ అధికారి పర్యవేక్షణ లేక పోవడంతో పారిశుధ్యకార్మికులు చెత్తా చెదారాలను గట్ట వెంబడి పోస్తూ,వాటిని తగుల బెట్టడం వంటి చర్యల వల్ల ప్రయాణీకులు,వాహన దారులు కాలుష్యం బారిన పడుతున్నామని వ్యాఖ్యానిస్తున్నారు.గ్రామ పంచాయితీల పర్యవేక్షణాధికారులు అటుగా ప్రయాణిస్తున్నా వీటి వంక కన్నేతి చూడడం లేదని,వాహనాలు వెళ్లే సమయంలో విపరీతంగా వచ్చే పొగ వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు.గ్రామ పంచాయితీలక పర్యవేక్షణాధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.

## సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ ఆధ్యాత్మిక సేవలు ప్రశంసనీయం.

సుధాకర్ ఘన సన్మాన కార్యక్రమంలో పలువురు గౌరీ సంక్షేమ సంఘం నాయకులు.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 7:** ప్రముఖ పారిశ్రామికవేత్త, గొప్ప ఆధ్యాత్మికపరుడు సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ ఆధ్యాత్మిక సేవలు ప్రశంసనీయమని పలువురు గౌరీ సంక్షేమ సంఘం నాయకులు అన్నారు.గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలను పురస్కరించుకుని కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మ కు ఘన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు గౌరీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ చిల్లంగి గ్రామంలో పుట్టి,ప్రముఖ పారిశ్రామికవేత్తగా ఎదిగి రాజమహేంద్రవరం, హైదరాబాద్ వంటి నగరాలలో బాగా స్థిరపడినప్పటికీ పుట్టిన గ్రామంలో సేవలు చేయడం అభినందనీయమన్నారు. చిల్లంగి గ్రామంలో వేంచేసియున్న శ్రీ గుబ్బాలమ్మ అమ్మవారికి సుమారు 11 లక్షల రూపాయలతో వెండి కిరీటం, అష్టలక్ష్మి అమ్మవారికి సుమారు 10 లక్షల 50వేల రూపాయలు విలువ చేసే 10 జతల బంగారు శతమానాలు,ముక్కుపుడకలు చిల్లంగి గౌరీ సంక్షేమ సంఘం కళ్యాణ మండపంలో లక్షా 50 వేలు విలువ చేసే 5 ఏసీలు బహుకరించడమే కాకుండా, చిల్లంగి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయములో నిర్మాణంలో ఉన్న అన్నదాన సత్రానికి 40 లక్షల రూపాయలు భారీ విరాళాలు ఇవ్వడం, కార్తీక మాసంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి లక్షా 75 వేల రూపాయలు, కిర్లంపూడి సంత మార్కెట్లో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి లక్షా 50,వేలు విరాళం, ప్రస్తుతం జరుగుతున్న గౌరీ పరమేరశ్వరుల ఉత్సవాలకు మూడు లక్షల పాతికవేలు విరాళం ఇవ్వడం ఆయన గొప్ప ఆధ్యాత్మిక సేవా గుణానికి నిదర్శనం అన్నారు. అటువంటి వ్యక్తి మన గ్రామంలో పుట్టడం మన అదృష్టం అన్నారు. సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండడమే కాకుండా, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆశా భావం వ్యక్తం చేశారు. అనంతరం సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ మాట్లాడుతూ వ్యక్తిగత అవసరాలకు కాకుండా, హిందూ దేవాలయాల అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. పుట్టిన గ్రామంలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి నా వంతు సహకరించడం నా అదృష్టం గా భావిస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు,గౌరీ సంక్షేమ సంఘం నాయకులు,అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## శీతాకాలంలో శ్వాసకోశ వ్యాధులు అధికం- జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ రాఘవేంద్రరావు సూచన

**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 7:**శీతల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యంగా వృద్ధులకు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎం. రాఘవేంద్రరావు తెలిపారు. కాకినాడ బోటు క్లబ్ ఉద్యానవనంలో జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశానికి అధ్యక్షత వహించిన సంస్థ అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు.ఈ సందర్భంగా డాక్టర్ రాఘవేంద్రరావు మాట్లాడుతూ శీతాకాలంలో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో జలుబు, దగ్గు, కీళ్ల నొప్పులు, చర్మం పొడిబారడం వంటి సమస్యలు సాధారణంగా ఎదురవుతాయని చెప్పారు. మందంగా ఉండే దుస్తులు ధరించడం, పౌష్టికాహారం తీసుకోవడం, వేడి ఆహార పదార్థాలను వినియో గించడం, గోరువెచ్చని నీటితో స్నానం చేయడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు. రోగ నిరోధక శక్తిని పెంచడానికి అలవాటు చేయాల్సిన ఆహార పదార్థాలు తీసుకోవాలని, సూర్యరశ్మిలో నడక శరీరానికి మేలు చేస్తుందని సూచించారు.అదేవిధంగా శీతాకాలంలో స్క్రబ్ టైఫస్ అనే నల్లిని పోలిన కీటక ప్రబలత అధికమైందని, ఇది రాత్రి వేళలలో ఎక్కువగా కుడుతుందని చెప్పారు. ఈ కీటకం కుట్టిన చోట నల్లటి మచ్చ, దద్దుర్లు ఏర్పడతాయని, రెండు రోజుల్లోనే తీవ్రమైన జ్వరం, కండరాల నొప్పులు, కళ్ళు పసుపు రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఇటువంటి లక్షణాలు గమనించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. వ్యాధి నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అత్యంత అవసరమని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి అడబాల రత్న ప్రసాద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి.

* కోటి 80 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎంపీపీ తోట రవి.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 7:** రోడ్డు నిర్మాణపు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను, కాంట్రాక్టర్ను ఆదేశించారు.
కిర్లంపూడి మండలం వీరవరం గ్రామం నుండి భూపాలపట్నం గ్రామం వరకు నూతనంగా కోటి 80 లక్షలతో రూపాయలతో నిర్మిస్తున్న బిటి రోడ్డును ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, భూపాలపట్నం గ్రామ సర్పంచ్ వీరం రెడ్డి కాశీబాబు ప్రారంభించారు. జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే, జ్యోతుల నెహ్రూ ,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ఈ రోడ్డు నిర్మాణ పనులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నానన్నారు.ఎన్నో సంవత్సరాలనుండి భూపాలపట్నం వెళ్లే రోడ్డు ఎంతో అద్వానంగా తయారవ్వడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందిని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.దీంతో ఈ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వీరవరం గ్రామ ఉప సర్పంచ్ తోట నారాయణరావు, టిడిపి గ్రామ ప్రెసిడెంట్ గొల్లపల్లి సూరిబాబు, జనసేన పార్టీ నాయకులు, ఏఎంసీ డైరెక్టర్ పిడుగు జయబాబు, పులి రంగ, తోట జగన్నాధ రావు , లింగంపర్తిరాజా , సుంకర రాజా, టిడిపి నాయకులు కుక్కల శ్రీను,పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సముద్రతీర పరిశుభ్రతలో ఆదిత్య డిగ్రీ కళాశాల

* ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవా స్ఫూర్తి




**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 7:**స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఆదివారం 'స్వచ్ఛ సముద్రతీర పరిశుభ్రత' కార్యక్రమాన్ని ఎన్టీఆర్ బీచ్‌లో నిర్వహించారు. ఈ విషయాన్ని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.సేవా కార్యక్రమాల భాగంగా ఈ కార్యక్రమంలో 60 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బృందాలుగా పాల్గొన్నారు. సముద్ర జలచరాలకు హాని కలిగించే ప్లాస్టిక్ స్పూన్లు, వలముక్కలు, గాజు సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలను వాలంటీర్లు శ్రమతో సేకరించారు.ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని, ఆవరణ వ్యవస్థను సంరక్షించుకోవాల్సిన ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతలో తమ వంతు పాత్ర పోషించాలని, ప్రజల్లో కూడా దీనిపై అవగాహన పెంచాల్సిన బాధ్యత విద్యార్థులదేనని సూచించారు. పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి. తేజేశ్వరరావు, డి. అశ్విని, వాలంటీర్లు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రావాణాపై గట్టి నిఘా

ఎస్.ఐ.కె.శారద సతీష్



**ఏలూరు డిసెంబర్ 7 పెన్‌పవర్ :** గంజాయి మనిషిని ఊహాలోకంలో ఉంచే విషవలయమని,దాని మత్తులోకి జారుకున్నవారి జీవితాలు సర్వనాశనమేనని,ఏలూరు జిల్లా దెందులూరు నియోజక వర్గం పెదపాడు సబ్‌ఇనస్పెక్టర్ కె.శారదసతీష్ అన్నారు.పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెదపాడు మండలంలో గంజాయి రవాణా,సాగు, అమ్మకాలు,వాడకం పై నిఘా పెట్టామన్నారు.సరిహద్దు రాష్ట్రాల నుండి వాహనాలలో ద్వారా గంజాయి అక్రమంగా రాష్ట్రంలోకి ప్రవేశించకుండా కలపర్రు టోల్‌గేటు వద్ద తరచూ వాహనాలను తనిఖీ చేస్తున్నామన్నారు.ముఖ్యంగా యువత ఇటు వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.మండల పరిధిలో డే బీట్‌లు వేసుకుని,అడాప్టెడ్ సిబ్బందితో స్థానిక యువకులపైఫోకస్‌పెట్టడం జరిగిందన్నారు.కలపర్రు టోల్‌గేట్ వద్ద రవాణా అవుతున్న63 కేజీల గంజాయిని స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు.

# భారతదేశం ప్రపంచానికి తలమాణికం-ఎమ్మెల్సీ సోము వీర్రాజు



**గోపాలపురం,పెన్ పవర్ డిసెంబర్ 7** :ప్రపంచంలోనే గొప్ప ఆధ్యాత్మిక దేశం భారత్ అని ఎమ్మెల్సీ సోము వీర్రాజు కొనియాడారు.ఇస్కాన్ భగవద్గీత పాఠశాల లెర్న్ గీత లీవ్ గీత కో-ఆర్డినేటర్ వెలగ కళ్యాణి ప్రసాద్ ఆధ్వర్యంలో గీతా జయంతి మహా మహోత్సవాన్ని పురస్కరించుకొని భగవద్గీత పై శ్లోక పఠన,క్విజ్ పోటీలు నిర్వహించారు.విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఆదివారం సాయంత్రం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సోము వీర్రాజు మాట్లాడుతూ ఎంతో ప్రాచీనమైన చరిత్ర కలిగిన ఏకైక దేశం భారత్ అని పొగిడారు.మనమంతా భారతదేశంలో పుట్టడం పూర్వజన్మ సుకృతంగా అభివర్ణించారు.ఈ దేశంలో పుట్టిన ఎంతో మంది మేధావులు దేశ విదేశాలలో గొప్ప ఉన్నతమైన స్థితిలో ఉన్నారంటే దానికి ప్రధాన కారణం భరత గడ్డమీద జన్మించడమే అన్నారు.భగవద్గీతకు,వేదాలు వంటి పవిత్ర ఆధ్యాత్మిక గ్రంథాలకు నిలయం మన దేశమని భగవద్గీత మానవుని దయానందిక జీవితానికి సంబంధించిన సత్యాలను విసదీకరిస్తుందన్నారు.ప్రపంచంలోని కొన్ని దేశాలు భారత్ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నా ప్రధాని మోదీ శాంతియుతంగా ఉండడానికి ప్రధాన కారణం భగవద్గీతలోని కొన్ని నిజ సత్యాలను గ్రహించి వాటి ఆధారంగా పాలన సాగించడమే అన్నారు.ఎంతోమంది మహానుభావులు భగవద్గీతను చదివి అందులోని సారాన్ని గ్రహించి ప్రపంచ దేశాలకు వెళ్లి తాము గడిచిన అద్భుత జ్ఞానాన్ని ఆ దేశ వాసులకు తెలియజేసి వారిలో ఆధ్యాత్మిక భావాన్ని కలగ చేస్తున్నారంటే దానికి ప్రధాన కారణం భగవద్గీత గొప్పతనం అన్నారు.భరతమాత ముద్దుబిడ్డలైన అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ బాలగంగాధర్ తిలక్ గాంధీజీ పొట్టి శ్రీరాములు ఝాన్సీ లక్ష్మీబాయి మహెూన్నతమైన వ్యక్తులు భగవద్గీతను నిత్యం పారాయణం చేసిన వారే అన్నారు. భగవద్గీతను అభ్యసించడం కారణంగానే వారు గొప్ప వ్యక్తులుగా పేరు ప్రఖ్యాతలు గాంచరన్నారు.మారుమూల వాదాలకుంట గ్రామానికి చెందిన కళ్యాణి ప్రసాద్ దంపతులు ఇస్కాన్ ఆధ్వర్యంలో ఇటువంటి ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు.తాము ఇంట్లోనే ఉంటూ భజనలు చేస్తూ సంకీర్తనలు పాడుతూ ఉండటమే కాకుండా బయట ప్రపంచానికి భగవద్గీత యొక్క గొప్పతనాన్ని శ్రీకృష్ణ భగవానుడు తెలియజేసిన సత్యాన్ని ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులు చేయడం అభినందనీయం అన్నారు.బీజేపీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ మానవ మనుగడకు ఆధారం భగవద్గీత అని అన్నారు.భగవద్గీత నిత్యం పారాయణం చేయడం వలన ఎన్నో జన్మల పుణ్యం లభిస్తుందన్నారు.మానవ జన్మ సార్ధకం కావాలంటే నిత్యం పారాయణం చేయాలన్నారు.అనంతరం నిర్వాహకులు కళ్యాణి ప్రసాద్ మాట్లాడుతూ పూజ్య గురువులు లీలా పురుషోత్తమ ప్రభుజి వంటి మహెూన్నతమైన వ్యక్తుల ఆశీస్సులతో తాము గ్రామ గ్రామాల్లో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.భగవద్గీత పోటీలకు సంబంధించి కొయ్యలగూడెం దేవరపల్లి తాళ్లపూడి కొవ్వూరు తదితర మండలాలు పర్యటించి వివిధ విద్యా సంస్థలలోని విద్యార్థులను చైతన్య పరిచామన్నారు.కార్యక్రమంలో భాగంగా విజేతలకు,పోటీల్లో పాల్గొన్నవారికి అతిధి సోము వీర్రాజు చేతుల మీదుగా నగదు,ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వరరావు నాయకులు పెనుమత్స రంగరాజు,ఇల్లూరి పెంటల రాజు,గెల్లా శ్రీనుబాబు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు,ఉపాధ్యాయులు,గ్రామస్తులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈతకోటలో డిసెంబర్ 28న బీసీ చైతన్య వేదిక భారీ బహిరంగ సభ



**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 7:**రావులపాలెం శివారు ఈతకోట వద్ద డిసెంబర్ 28న మధ్యాహ్నం 2 గంటలకు బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ జరుగుతుంది. బీసీ మేధావులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులతో కలిసి అన్ని వర్గాల బీసీలకు ప్రత్యేక ఆహ్వానం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.బీసీ చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు వీరవెల్లి శ్రీనివాస్ పాల్గొననున్న ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. బీసీ సంఘాలకు చెందిన 139 కులాల నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి బీసీల ఐక్యత, బలాన్ని చాటాలని నిర్వాహకులు కోరారు.బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు, జనాభా నిష్పత్తి ఆధారంగా శాసనసభల్లో హక్కుల సాధన, బీసీ రక్షణ చట్టం అమలు వంటి ముఖ్య డిమాండ్లను అన్ని పార్టీలకు వినిపించే వేదికగానే ఈ మహాగర్జన సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.కోనసీమ జిల్లా బీసీ చైతన్య వేదిక నేతలు మట్టపర్తి సూర్యచంద్రరావు, మట్టపర్తి చంద్రశేఖర్, అడ్వొకేట్ బొంతు గౌరీశంకర్, దూనబోయిన పల్లంరాజు, అరటి కట్ల త్యాగరాజాచార్యులు, రాయుడు లక్ష్మణరావు తదితరులు బీసీలు ఐక్యంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బిజెపి అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి-ఎమ్మెల్సీ వీర్రాజు



**గోపాలపురం,పెన్ పవర్ డిసెంబర్ 7** :భారత జనతా పార్టీ అభివృద్ధికి నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ సోము వీర్రాజు సూచించారు.బిజెపి మండల పార్టీ సమావేశం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.మండలంలోని వెదుళ్ళకుంట గ్రామంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు,బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర హాజరయ్యారు.ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారన్నారు.పలు అభివృద్ధి,సంక్షేమ పథకాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు.వాటిని ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత నాయకులు కార్యకర్తలపై ఉందన్నారు.భారతీయ జనతా పార్టీ అంటే భారతీయులను ఉద్ధరించేదన్నారు.ఈనాడు దేశ విదేశాల్లో ప్రధాని మోదీకి జేజేలు కొడుతున్నారంటే ఆయనకు పాలనపై ఉన్న పట్టు దేశ అభివృద్ధి కోసం ఆయన నిరంతరం శ్రమించడమే కారణంగా అభివర్ణించారు.మోదీ ప్రభంజనం కొనసాగుతున్నదని రాబోయే ఎన్నికల్లో సైతం విజయం మాదే అని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా అధ్యక్షులు నాగేంద్ర మాట్లాడుతూ నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా వ్యవహరిస్తూ మారుమూల పల్లెల నుండి పట్టణాల వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిని చైతన్యవంతులు చేయాలన్నారు.కార్యక్రమం అనంతరం వెదుళ్ళకుంట గ్రామానికి చెందిన బొడ్డు వీరరాఘవులు పితృమూర్తి ఇటీవల మృతి చెందారు.అయితే బిజెపి నాయకులు ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చరు.మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గం బిజెపి ప్రముఖులు పెనుమత్స రంగరాజు,ఇల్లూరి పెంటల రాజు,గెల్లా శ్రీను బాబు తదితరులు ఉన్నారు.

# గోపాలపురంలో ఘనంగా కుంతీదేవి ఉత్సవాలు



**గోపాలపురం,పెన్ పవర్ డిసెంబర్ 7** :మండల ప్రధాన కేంద్రమైన గోపాలపురంలోని పెద్దగూడెంలో శ్రీ కుంతిదేవి అమ్మవారి వార్షిక మహెూత్సవాలు ఆదివారం ఘనంగా ముగిసాయి. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు.ఉత్సవాలను పురస్కరించుకుని గరగ నృత్యాలు,విచిత్ర వేషధారణలు,డప్పు వాయిద్యాలు వంటివి నిర్వాహకులు ఏర్పాటు చేశారు.సమాజంలోని కేవలం మాల కులస్తులు మాత్రమే కుంతీదేవి ఉత్సవాలను పూర్వకాలం నుండి సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటూ ఉంటారు.దీనికి సంబంధించి పూర్వీకులు ఒక పురాణ గాథను చెబుతూ ఉంటారు.కురుక్షేత్ర సంగ్రామం అనంతరం పాండవుల తల్లి పాండురాజు భార్య అయిన కుంతీదేవిని సమాజంలోని అష్టాది వర్ణముల వారు చేరదీయలేదు.దీంతో మానసిక వేదనకు గురైన కుంతీదేవి మాలల ఇండ్లకు చేరిందని చెబుతారు.తమ ఇంటికి వచ్చిన కుంతీదేవిని ఆ కులస్తులు ఆడబిడ్డగా భావించి చేరదీసారనేది గ్రామాల్లోని ప్రజల అభిప్రాయం.అత్తవారి ఇంటి దగ్గర ఉండే అమ్మవారిని ఉత్సవాల సందర్భంగా పుట్టింటి వారింటికి తీసుకురావడం ఆనవాయితీ.కాలనీ మధ్యలో అమ్మవారికి తాత్కాలికంగా నివాసయోగ్యం ఉండే పూరి గుడిసె ఏర్పాటు చేస్తారు.అక్కడ చిన్న గుంట తవ్వి దానిపై అమ్మవారిగా భావించిన కొత్త కుండను పెట్టి పసుపు రాసి కుంకుమ బొట్లు పెడతారు.దానిపై కొత్త చేటను బోర్లిస్తారు.ప్రతినిత్యం ఉదయం సాయంత్రం సమయంలో ఆవు పేడతో పరిసరాలను అలికి ముగ్గులు పెట్టి ధూప దీప నైవేద్యాలు సమర్పించి దాని చుట్టూ ప్రదక్షిణలు చేసి జానపద గీతాలు ఆలపిస్తారు.ఈ తరహాలో సుమారు నెలరోజులు పూజలు చేస్తారు.అనంతరం ఒక శుభ ముహూర్తంన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించి ఒక కొత్త బుట్టలో కుంతీదేవి అమ్మవారి మట్టితో తయారు చేసిన ఉత్సవ విగ్రహాన్ని నందీశ్వరుడు ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగిస్తారు.మేళ తాళాలు,మంగళ వాయిద్యాలు,విచిత్ర వేషధారణలు బాణాసంచా కాల్పుల నడుమ అమ్మ వారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరుగుతుంది.అనంతరం అమ్మవారిని గ్రామంలోని ఊర చెరువులో నిమజ్జనం చేయడంతో పండుగ పూర్తయినట్లు అవుతుంది.

# నేడు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**వై రామవరం, పెన్ పవర్, డిసెంబర్7:** వై.రామవరం ఎంపీడీవో ఆఫీసులో సోమవారం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడునని ఎంపీడీఓ కె. బాపన్న దొర తెలిపారు. రాజమండ్రి జిఎస్ఎల్ హాస్పిటల్ సహకారంతో ఉచితంగా జనరల్ మరియు కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి నారా భువనేశ్వరి ముఖ్య అతిధి అని తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు దిశ నిర్దేశం చేస్తూ సమాజ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రముఖ సేవా భావి నారా భువనేశ్వరి ఈ ప్రత్యేక వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని తెలిపారు.




# చిల్లంగిలో ఘనంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల జాతర మహెూత్సవ వేడుకలు.



-ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ.

**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 7**:కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల జాతర మహెూత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు.చిల్లంగి గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ప్రముఖ పారిశ్రామికవేత్త,గొప్ప ఆధ్యాత్మికపరుడు సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మ మాట్లాడుతూ గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలను ప్రతి యేటా ఘనంగా నిర్వహించడంపట్ల కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.గౌరీ పరమేశ్వరుల ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైనా ఉండాలని ఆయన ప్రార్థించారు. ఈ సందర్భంగా ముందుగా చింతల తోటలో ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌరీ పరమేశ్వరుల ఉత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్రామాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. అదేవిధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కిర్లంపూడి, జగపతినగరం, గెద్దనాపల్లి, పెద్దనాపల్లి, వేలంక, సింహాద్రిపురం తదితర గ్రామాల నుండి భారీ స్థాయిలో ప్రజలు తరలివచ్చి కార్యక్రమాలను తిలకించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యార్థులు అభినయ శ్రీ ను ఆదర్శంగా తీసుకోవాలి-బేతాళ వీరస్వామి

**గోపాలపురం,పెన్ పవర్ డిసెంబర్ 7** :విద్యార్థులు లక్ష్యసాధనే ధ్యేయంగా చదువులు సాగించాలని పార్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బేతాళ వీరస్వామి సూచించారు.నియోజకవర్గంలోని గోపాలపురం మండలం వాదాలకుంట గ్రామానికి చెందిన పాముల రమణమ్మ తిరుపతిరావు దంపతుల ద్వితీయ కుమార్తె అభినయశ్రీ ఇటీవల జరిగిన నీట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకు పొంది ఎంబిబిఎస్ సీటు సాధించారు.ఈ సందర్భంగా పార్డ్ ఇండియా సంస్థ అధ్వర్యంలో అభినందన కార్యక్రమం ఆదివారం సాయంత్రం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న వీరస్వామి మాట్లాడుతూ విద్యను ప్రోత్సహించి ఎంతోమందిని విద్యావంతులు చేయాలనేదే తమ సంస్థ ప్రధాన ధ్యేయం అన్నారు.మనిషి కేవలం విద్య ద్వారా మాత్రమే అనుకున్న లక్ష్యాలను సాధించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.అందులో భాగంగానే సంస్థ ఆధ్వర్యంలో బడి తరువాత పిల్లలకు ట్యూషన్ తరగతులు,కంప్యూటర్ శిక్షణ విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షలకు తర్ఫీదు వంటివి ఏర్పాటు చేస్తూ ఉంటామన్నారు.మారుమూల గ్రామానికి చెందిన అభినయ శ్రీ




పట్టుదలతో చదివి ఎంబీబీఎస్ సీటును కైవసం చేసుకోవడం అభినందనీయం అన్నారు.విద్యార్థిని విద్యార్థులు లక్ష్యానికి చేరుకోవడానికి పట్టుదల కృషితో చదువుకోవాలని హితవు పలికారు.కార్యక్రమంలో భాగంగా అభినయ శ్రీ ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు.ఈ కార్యక్రమంలో సంస్థ కార్యవర్గ సభ్యులు అంబటి శ్రీనివాసరావు,కారుమంచి గణేష్,మోసాల కొండలరావు,దొడ్డిగర్ల వెంకటేశ్వరరావు,ఇంజమూరి సుబ్బారావు,ధర్మ,బెల్లపు శ్రీనివాసరావు,వీర్రాజు,హరి,అచ్యుతరావు,సుంకవల్లి సత్తిరాజు తదితరులు అధిక పాల్గొన్నారు.

# అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ను పరామర్శించిన ఎంపీల బృందం



**ఏలూరు డిసెంబర్ 7 పెన్ పవర్:** అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ను ఆదివారం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పరామర్శించారు. కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం పొట్లదుర్తి గ్రామంలో సీఎం రమేష్ మాతృమూర్తి కొద్ది రోజుల క్రితం మరణించగా, ఇవాళ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పరామర్శించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రమేష్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల నిమిత్తం ఢిల్లీ లో ఉన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో పాటు పలువురు ఎంపీలు ఈరోజు తమ సహచర ఎంపీ సీఎం రమేష్ ను పరామర్శించేందుకు ప్రత్యేకంగా కడప వెళ్లారు. వీరిలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్, గత లోక్ సభలో ఎంపీగా ఉండి ప్రస్తుతం ఢిల్లీ బీజేపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న పర్వేష్ వర్మ, నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు,ఇతర లోక్ సభ ఎంపీలు ఉన్నారు.

# టిట్కోయలను రుణమాఫీ చేయాలని కనీస అవసరాలు కల్పించాలి.

**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, డిసెంబర్ 07.**అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో ఈరోజు తాడేపల్లిగూడెంలో టిట్కోయలను రుణమాఫీ చేయాలని కనీస అవసరాలు తీర్చాలని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని మహిళలు బయటకు వచ్చి ర్యాలీ నిర్వహించి రోడ్డుమీద రాస్తారోకో చేశారు ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సెక్రటరీ పొగాకు పూర్ణ పాల్గొని ఏ బ్లాక్ లో వాళ్లందరికీ రుణమాఫీ జరిగిందని అదేవిధంగా కూడా రుణమాఫీ చేయాలని వైయస్సార్ ప్రభుత్వం ఉన్నప్పుడు బ్యాంకు రుణాలు కడుతుంటే ఈ టిడిపి ప్రభుత్వం అడ్డుకుందని ఈరోజున మళ్లీ వీళ్ళే బ్యాంకు రుణాలు కట్టమంటున్నారని రికవరీ బాయ్స్ వచ్చి మహిళల మీద అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని వీటిని అడ్డుకోవాలని మాకు రుణమాఫీ చేయాలని కనీస అవసరాలు తీర్చాలని పాముల బెడదను తగ్గించాలని శుభ్రంగా చెత్తను ఎత్తివేయాలని ఈ రుణమాఫీ కనీస అవసరాలు తీర్చే వరకు మహిళలందరము కూడా మేము పోరాటం చేస్తామని వాళ్ళకి అండగా ఉంటుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బి యశోద ఎం పావని మండల కార్యదర్శి పి.సత్యవతి మహిళలు పాల్గొన్నారు



# నగర శాశ్వత అభివృద్ధి కోసం ఫోరమ్ ఏర్పాటు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 7:**నగరంలోని వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు, మేధావులు, న్యాయవాదులు, వివిధ సంఘాల ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులు, వర్తక, వ్యాపార ప్రముఖులు, చార్డెడ్ అక్కౌంటెంట్ల తో స్థానిక జాంపేటలో ఉన్న పోలీస్ కన్వెన్షన్ సెంటర్ లో ఆదివారం శాప్ మాజీ డైరెక్టర్, టిడిపి నాయకుడు యర్రా వేణుగోపాల రాయుడు ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం ఆకుల రాఘవరావు, కోడూరి శాంతారామ్, నల్లమిల్లి మధుసూధనరెడ్డి, హన్స్ రాజ్ జైన్, ఎస్ఎ కరీమ్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని ప్రారంభించారు. యర్రా వేణు ప్రారంభోపన్యాసం చేస్తూ మత, కుల రహితంగా , నగర అభివృద్ధిని కాంక్షిస్తూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కార్యాచరణనికి ఒక వారధిగా పనిచేయాలనే సంకల్పంతో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వైద్యులు, న్యాయవాదులు, పుర ప్రముఖులు ప్రభుత్వ ఉపాధ్యాయులు, భాగస్వామ్య వహించాలన్నారు. సాంస్కృతిక రాజధానిగా ఉన్న నగరంలో వారసత్వ సంపద పెంపొందించేలా కృషిచేయడానికి త్వరలోనే ఒక ఫోరమ్ను ఏర్పాటు ప్రయత్నం చేస్తానన్నారు. , సమస్యలు చెప్పుకునేందుకు ఒక వేదిక కావాలనే ఉద్దేశ్యంతోనే సమాయత్తం చేసానని పేర్కొన్నారు, వివిఎస్ కృష్ణకుమార్, కుడుపూడి పార్ధసారధి, భేరూలాల్ జైన్, రామినీడి మురళీమోహన్, తవ్వల వీరేంద్రనాథ్, రాహుల్, అల్లు బాబీ, మంతెన కేశవరాజు, నవాజ్ భాషా, రొబ్బి విజయశేఖర్, దేశిరెడ్డి బలరామనాయుడు మాట్లాడారు. యర్రా వేణు డైనమిక్ గా నాయకత్వంతో ఒక అడుగు ముందుకు వేసారని ఆయనకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. కళాకారులకు నిలయమైన నగరంలో ఆనం కళాకేంద్రాన్ని అందరు కళాకారులకు అందుబాటులోకి తీసుకుని రావాలన్న ఆకాంక్ష ఎక్కువ మంది నుంచి వ్యక్తమైంది. . వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సింగంశెట్టి వీరభద్రరావు, రాజబాబు, ఆదిరెడ్డి శ్రీనివాస్, వాసిరెడ్డి బాబూరావు, డాక్టర్ పిల్లాడి పరమహంస, సుంకర రవికుమార్, చెన్నకోట ఉదయ భాస్కర్, డాక్టర్ వట్టి గంగాకిషోర్, అల్లూరి శేషునారాయణ, కందికొండ అప్పారావు, కెవైఎన్ భూలోక్, నందూరి సుబ్బారావు, ఇసుకపల్లి సుబ్రహ్మణ్యం, ఖాదీ బండార్ రమేష్, బూసి వజ్రనాథ్, కాటం సునీల్ నయనల్, ఆకుల చక్రవర్తి, అయ్యల గోపి, గెద్దాడ హరిబాబు తదితరులు పాల్గొన్నారు. పివిబి సంజీవరావు సభా వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## మానవత్వంతో ఉండడం మనిషి లక్షణం-బేతాళ వీరస్వామి



**గోపాలపురం/నల్లజర్ల,పెన్ పవర్ డిసెంబర్ 7 :**మానవత్వంతో ఉండడం మనిషి యొక్క సహజ లక్షణం అని పార్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బేతాళ వీరస్వామి అన్నారు.సంస్థను ప్రారంభించి 15 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామ శివారులో మహోత్సవ సభ ఆదివారం నిర్వహించారు.సంస్థ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి వీరస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను బాల్యంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని విద్యావంతుడిని అయ్యానన్నారు.ఉన్నత విద్య ద్వారా అభివృద్ధి చెంది దేశ విదేశాల్లో మంచి ఉద్యోగం చేస్తున్నానన్నారు.అయితే తాను అభివృద్ధి చెందడమే కాకుండా పక్క వారికి కూడా సహాయం చేయాలని సమాజాభివృద్ధిలో భాగస్వామి కావాలన్న ఉద్దేశంతో కొంతమంది సన్నిహితులతో చర్చించి స్వచ్ఛంద సేవ సంస్థ ఏర్పాటు చేశానన్నారు.మారుమూల ఎర్నగూడెంలో స్థాపించిన ఈ సంస్థ ప్రస్తుతం జిల్లా,రాష్ట్ర దేశ విదేశాల్లో షాకోపశాఖలుగా విస్తరించడం ఆనందదాయకం అన్నారు.సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాలు,రక్తదాన శిబిరాలు ప్రమాద బారిన పడిన వారికి అంబులెన్స్ సౌకర్యం విద్యార్థులకు ట్యూషన్స్ సెంటర్లు,కుట్టుమిషన్లు,కంప్యూటర్ శిక్షణ తరగతులు,వివిధ ప్రమాదాల కారణంగా ఇబ్బందులకు గురైనటువంటి వారికి అన్ని రకాలుగా ఆర్థిక సహాయం ముఖ్యంగా మారుమూల గ్రామాల్లోని బాలబాలికలను విద్యావంతులు చేయాలనే సదుద్దేశంతో విద్యను ప్రోత్సహించడం వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పంపిణీ నాటడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు సంస్థ అధ్వర్యంలో సభ్యులు చేపట్టడం అభినందనీయం అన్నారు.కార్యక్రమంలో భాగంగా దాతల సహకారంతో ఏర్పరచిన కుట్టు మిషన్లను లబ్ధిదారులకు అందజేశారు.కార్యక్రమంలో భాగంగా సంఘ అభివృద్ధికి విశేషంగా సేవలు అందించిన వారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికలు బహుకరించారు.ఈ కార్యక్రమంలో తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన పార్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా గోపాలపురానికి చెందిన దొడ్డిగర్ల వెంకటేశ్వరరావు,మోసాల కొండలరావు,ఇంజమూరి సుబ్బారావు లు సంస్థ సభ్యత్వాన్ని వ్యవస్థాపక అధ్యక్షులు వీరస్వామి చేతుల మీదుగా సంస్థ మాజీ పిఆర్ఓ తిరుపతిరావు సమక్షంలో తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాపాక ఫణి కిషోర్,అచ్యుతరావు,సుంకవల్లి సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టి కమిషన్ చైర్మన్ కు జనసేన నాయకుల ఆత్మీయ సత్కారం



**రంపచోడవరం/ గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 7:**
ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బిజెపి నాయకులు ఎస్ టి కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డిని ఆదివారం రంపచోడవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం చేశారు. జనసేన పార్టీ లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు కాకి స్వామి ఆధ్వర్యంలో జనసేన మండల కమిటీ అధ్యక్షులు సిద్దు, వెంకటరాయుడు, రాజు, కృష్ణ రెడ్డి ,రాజేంద్ర ,వీర మహిళలు వరలక్ష్మి ,విశాలాక్షి ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఉచిత మెగా వైద్య శిబిరం



**అంబాజీపేట పెన్ పవర్ డిసెంబర్ 7 :** పేదలకు వైద్య సదుపాయం అందుబాటులో అందించాలనే సంకల్పంతో నెలకొల్పిన అంబాజీపేట స్త్రీల ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ లీజర్ అమ్మ 99 వ జన్మదిన సందర్భంగా ఉచిత మల్టీ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హాస్పటల్ సూపరింటెండెంట్ ఎన్. ఆర్.కె. హెవార్డ్ రాజు తెలిపారు. అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో లీజర్ మెమోరియల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మల్టీ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అన్నిరకముల జనరల్ వైద్య పరీక్షలు సూపర్ స్పెషాలిటీ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. ఎక్స్ రే సౌకర్యం కల్పించామని అవసరమైన మందులను ఉచితంగా అందచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లీజర్ మెమోరియల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ హెవార్డ్ రాజు కోరారు.

## మానవత్వానికి నిదర్శనం-9గ్రామాల గిరిజనలకు విస్తృత సహాయం




**నర్సీపట్నం యూత్ హాస్టల్ ఆధ్వర్యంలో స్పందన చేయూత ఫౌండేషన్ సహకారం**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్7:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని పెదవలస పంచాయతీలోని రంపుల, పిల్లిగొంది,కోకితపాడు, డొకులూరు, బంధవీధి, చాపరాతిపాలెం, పెదలంక, తియ్యమావిడి గ్రామాల ఆదివాసి ప్రజలకు నిత్యావసర మరియు ఉపాధి ఉపకరణాలను పంపిణీ చేశారు. నర్సీపట్నం యూత్ హాస్టల్ అడ్హాక్ కమిటీ సమన్వయంతో, స్థానిక సర్పంచ్ క ృష? వంశీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆదివారం రంపులలో జరిగింది.సుమారు 150 పైచిలుకు గిరిజన కుటుంబాలకు వ్యవసాయానికి ఉపయోగపడే కత్తులు, రగ్గులు, చలి దుస్తులు (స్వెట్టర్లు, మంకీ క్యాప్స్), గొడుగులు, చీరలు వంటి అవసరమైన సామగ్రిని అందించారు. ఈ సేవా కార్యక్రమం స్పందన చేయూత ఫౌండేషన్, సదావేన చారిటబుల్ ట్రస్ట్-హైదరాబాద్, రోటరీ క్లబ్-వైజాగ్ స్మార్ట్ సిటీ, హెల్పింగ్ హార్ట్స్-అనకాపల్లి, అరుణోదయ ఫౌండేషన్, అభయం ఫౌండేషన్, లయన్స్ క్లబ్ - స్టీల్ సిటీ, మీనాహరి చారిటబుల్ ట్రస్ట్ మరియు పలువురు దాతల సహకారంతో నిర్వహించినట్లు యూత్ హాస్టల్ కన్వీనర్ పాలపర్తి సత్యానందం తెలిపారు.ఉదయం నర్సీపట్నంలోలయన్స్ పూర్వ గవర్నర్ మరియు యూత్ హాస్టల్ సభ్యుడు లయన్ డి. రాఘవేంద్ర రావు చేతుల మీదుగా ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ, “నాగరిక ప్రపంచానికి దూరంగా కొండల్లో నివసించే పేద ఆదివాసీ కుటుంబాలకు సుమారు రూ. 2 లక్షల విలువైన సహాయక సామగ్రిని అందించడం మానవతా విలువలకు నిదర్శనం” అని ప్రశంసించారు.స్థానిక సర్పంచ్ క ృష? వంశీ మాట్లాడుతూ, “స్పందన చేయూత ఫౌండేషన్ విశాఖపట్నంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు పేదవర్గాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. అనేక సంస్థలు కలిసి ముందుకు రావడం పెద్ద కార్యక్రమాలకు నాంది” అని అన్నారు.కార్యక్రమంలో నర్సీపట్నం వెంకటేశ్వర హాస్పిటల్ అధినేత, యూత్ హాస్టల్ కో-కన్వీనర్, లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ అధికారి గోపాలరావు, స్పందన చేయూత ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ ఈపూరి బుచ్చి రాజు, ఫౌండర్ ఈపూరి సీతారామరాజు, వైస్ ఎంపీపీ చప్పగడ్డ ఆనంద్, జనసేన పార్టీ పంచాయతి అధ్యక్షులు విరోజు త్రిమూర్తులు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ వసుపరిది ప్రసాద్, కిషోర్, యోగేష్ కుమార్ గార్గ్, వేణు, గవ్వ హరిక ృష?, సత్యప్రకాశ్, పి. సత్యనారాయణ (బుజ్జి), పి. వరహాలబాబు, పనసల రామక ృష?, కొర్ర బాలయ్య, గెమ్మెలి దొరబాబు, విరోజీ కన్నతల్లి తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం శ్రీ స్వామివారిని దర్శించిన విరాట్ కోహ్లీ, కుటుంబ సభ్యులు



**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 7 :** స్థానిక సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఆదివారం విశిష్ట అతిథుల రాకతో ప్రత్యేక రంజకమైన వాతావరణం నెలకొంది. ప్రముఖ భారత క్రికెటర్ విరాట్ కోహ్లీ, ఆయన కుటుంబ సభ్యులు, ఆసియా కప్ సమయంలో టీమిండియా మాజీ మేనేజర్ పి.వెంకట రామ్ ప్రశాంత్, టీమిండియా ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్, ఫీల్డింగ్ కోచ్ దిలీప్, అలాగే ఏసిఎ ప్రతినిధి విష? స్వామివారి దర్శనార్థం ఆలయానికి విచ్చేశారు. ఈ సందఠరేగా దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వర్ రావు, పర్యవేక్షణ అధికారి కంచి మూర్తి తదితరులు అతిథులకు ఘన స్వాగతం పలికారు.

దర్శనానికి ముందు ఆలయ పద్ధతి ప్రకారం పవిత్రమైన కప్పస్తంభం ఆలింగనం, కార్యక్రమాన్ని నిర్వర్తించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కోహ్లీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేకంగా ముగ్ధభవంతో దర్శనమందుకున్నారు. దర్శనం ముగిసిన తర్వాత నాదస్వర వాయిద్యాలతో, వేదఘోషల మధ్య వేదపండితులు అతిథులకు వేదాశీర్వచనం అందించారు. దేవస్థానం తరపున స్వామివారి శేష వస్త్రం అందజేసి విశిష్ట అతిథులను సత్కరించారు. అదనంగా స్వామివారి పటము, ప్రసాదాలు, ఇతర ప్రత్యేక ఆలయ స్మారకాలు భక్తిపూర్వకంగా అందజేయబడ్డాయి. ఈ సందఠరేగా ఆలయ పరిసరాలు భక్తులు, సందర్శకులతో సజీవంగా మారాయి. ప్రముఖులు దర్శనం కోసం వచ్చిన నేపథ్యంలో భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. సింహాచలం దేవస్థాన అధికారుల సమన్వయంతో మొత్తం కార్యక్రమం శాంతియుతంగా, భక్తి భావంతో జరిగింది.

## వైసీపీకి పలువురు రాజీనామా..

**అంబాజీపేట, పెన్నపవర్, డిసెంబర్, 7:**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పలువురు రాజీనామా చేశారు.తమ రాజీనామాలను ఆమోదించాలంటూ మండల పార్టీ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్ కు రాజీనామా పత్రాలను ఆదివారం అందజేశామని తెలిపారు. వీరిలో మాచవరం-4 ఎంపీటీసీ సభ్యురాలు మట్టా పార్వతి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మట్టా వెంకటేశ్వరరావు,ఉందుర్తి నాగబాబు, చిల్లి శ్రీనివాసరావు లు రాజీనామాలు చేశారు. తమ తమ వ్యక్తిగత కారణాలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు రాజీనామా లేఖలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా మండలంలో మరి కొంతమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం.

## వెదురుమూడి కాలువ పరిశుభ్రతకు చర్యలు .

చింతలూరు నీటి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్




**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 07:**మండల కేంద్రం నుంచి వెదురుమూడి వెళ్లే పంట కాలువ పరిశుభ్రతకు చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం చర్యలు చేపట్టారు. తన సొంత నిధులతో భారీ ప్రోక్లైన్ ఏర్పాటుచేసి పంట కాలువలోని గుర్రపు డెక్క, తూడు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగింపులు ఆయన పర్యవేక్షణలో చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కొత్తపేట రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో పి.శ్రీకర్ రబీ సాగుకు పంట కాలువలు పరిశు భ్రత కోసం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో రైతులకు సాగునీరుకు ఏటువంటి ఆటంకం కలుగకుండా చూడాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. దీనిపై ఆయనతో ఇప్పటికే కాలువల పరిశుభ్రతకు ఖర్చు చేసిన నిధులు విడుదలకు కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. గత ఏడాది కాలంలో కాలువల పరిశుభ్రతకు సంబంధించి నిధులు ఇంతవరకు విడుదల కాలేదని, సొంత నిధులు ఖర్చు చేయడం కష్టంగా ఉందని ఆర్డీవోకు వివరించినట్లు తెలిపారు. దీనిపై ఆర్డీవో సానుకూలంగా స్పందించారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి, పాత బకాయిలతో పాటు కొత్త నిధులు విడుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే రాబోయే కాలంలో స్థానిక ప్రజలు గృహ ఉపకారణ ద్వారా వచ్చే చెత్తను పంట కాలవలో వేయకుండా ప్రత్యేక చర్యలు తీసుకుని డస్ట్ బిన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే స్థానిక ప్రజలు కూడా సహకరిస్తూ ఈ డస్ట్ బిన్ లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 7:** నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు అంకుటిత దీక్ష పనిచేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు.
మండల కేంద్రమైన కిర్లంపూడి ముద్రగడ నివాసంలో ప్రత్తిపాడు గ్రామానికి చెందిన మేడిబోయిన చంద్రశేఖర్,ఆచంట రాంబాబు, గానాల గంగాధర్, ఆధ్వర్యంలో ప్రత్తిపాడు గ్రామ వైఎస్సార్సీపీ శ్రేణులు, కార్యకర్తలు, సుమారు 60 మంది ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రతిపాడు నియోజకవర్గ ఇంటివర్చువల్ విభాగం అధ్యక్షులు ఏడిద రెడ్డి నాయుడు, నియోజకవర్గం వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గుడాల వెంకటరత్నం ప్రత్తిపాడు మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు రామిశెట్టి నాని, శేరు కృష్ణ, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## అపరిచిత వ్యక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలి

అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి



**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 7:**అపరిచిత వ్యక్తుల సంచారం పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి సూచించారు. ఆదివారం సాయంత్రం స్థానిక వై జంక్షన్ లో గంగవరం ఎస్సై వెంకటేష్ తో కలిసి విస్తృతంగా వాహనాలు తనిఖీ చేపట్టారు. మావోయిస్టుల వారోత్సవాలను పురస్కరించుకుని వాహనాల తనిఖీ చేపట్టడం జరిగిందని తెలిపారు. మైదాన ప్రాంతాల నుండి ఏజెన్సీకి, ఏజెన్సీ నుండి మైదాన ప్రాంతాలకు వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేయడం జరుగుతుందని అనుమానితుల నుండి సమాచారం సేకరించడం జరుగుతుందన్నారు. ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ వాహనదారులు వాహనాలకు సంబంధించిన రికార్డులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వీరి వెంట గంగవరం పోలీస్ సిబ్బంది ఉన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:editorpenpower @gmail.com